


# లోపలి మనిషి

— యం. ఐ. కిషన్

'ఏమండీ! మీ దగ్గర పాతిక రూపాయ లున్నాయా?'

'ఎందుకూ?' పేపర్లోంచి తల తిప్పకుండానే అడిగాడు భానుమూర్తి.

'తాయారమ్మకి కావాలట!' చెప్పింది కౌసల్య.

'మొన్న నేగా జీతమిచ్చావు?'

'అది కాదండీ! వాళ్ళ చిన్నబ్బాయికి జ్వరమట! మందులకోసం కావాలట! వచ్చే నెలలో తీసుకుందురు గాని ఇవ్వమంటోంది!'

'అడ్వాన్సా?' అంటూ చేతిలోని పేపరు మడిచి బల్లమీద పడేస్తూ లేచి నించున్నాడు భానుమూర్తి 'లేవని చెప్పు...'

'ఉన్నాయి గావల్సుగా, ఇవ్వండి పాపం' అంది కౌసల్య భర్త జేబులో రాత్రి యాభై కాయితం చూసినట్టు గుర్తొచ్చి.

'వుంటే?... ఇచ్చేయాలని రూలుందా? ... లేదని చెప్పు'.

'పాపం ఆ కుర్రాడికి పరిస్థితేం బావుండలేదటండీ! వచ్చే నెలలో తీసికుకునేదేగా, ఇస్తే ఏం పోయింది?

చిరాగ్గా చూశాడు భానుమూర్తి. 'ఇస్తే ఏమీ పోదు కానీ ఇదొక అలవాటుగా మారి ప్రతి నెలా ఇలా అడ్వాన్సుకోసం పీక్కుతింటుంది! తెలిసిందా?... వెళ్ళు. వెళ్ళి లేవని చెప్పు' అన్నాడు కసురుకున్నట్టుగా.

'ఇదివర కెప్పుడైనా అడిగిందేంటండీ? అవసరం కాబట్టే అడుగుతుంది పాపం! ఈ ఒక్కసారికి ఇవ్వండి. మళ్ళీ మళ్ళీ అడిగితే ఇవ్వొద్దు లెండి!'

'ఆవిడ తరఫున వకాల్తా పుచ్చుకున్నట్టు ఏంటి నీ పోరు? పాపమంటూ ఇప్పుడు దయదలిస్తే ముందు ముందుకి తలపోటై కూర్చుంటుంది! పాపం లేదు గీపం లేదు! లేవని చెప్పు'.

చివుక్కుమంది కౌసల్య హృదయం భర్త కంఠంలోని తీవ్రతకి. అవడానికి భార్యే అయినా ఆ ఇంట ఆమెకు బొత్తిగా ఆర్థిక స్వాతంత్ర్యం లేదు! 'పద్దాకా ఆవిడడగదు

లెండి ! ఈ ఒక్కసారికి . . . ' అంటూ ఏదో చెప్పబోయింది.

గఁయ్‌మంటూ లేచాడు భానుమూర్తి. 'లేవని చెప్పమంటుంటే నీక్కాదూ ! వెళ్లు . . . '

'అమ్మగారూ !' తాయారమ్మ పిలుపు.

తలదించుకుని అక్కడినుంచి వెళ్లిపోయింది. కౌసల్య.

'అయ్యగారి దగ్గర లేవంటున్నారుగా, ఇంక విసిగించ బాకండమ్మా !' అంటోంది తాయారమ్మ.

'నా దగ్గరకూడా లేవు తాయారమ్మా, వుంటే తప్పకుండా ఇచ్చేదాన్నే' అంటోంది కౌసల్య.

ఇవతలి గదిలోంచి వాళ్ల సంభాషణాల కిస్తూ— 'ఆఁ ఆఁ ఇచ్చేదానివే ! ఎందుకియ్యవూ !—నీ దగ్గర డబ్బులుంచితే అడిగిన వాళ్లందరికీ అనాయాసంగా ఇచ్చేస్తావు. సంపాదించగలిగితే తెలుస్తుంది డబ్బు విలువేంటో . . . అసలందుకేగానీ చేతికి డబ్బులివ్వంది ' అనుకున్నాడు భానుమూర్తి భార్యనుద్దేశించి.

'కూటికి లేకపోయినా పౌరుషానికి మాత్రం లోటులేదు ! అయ్యగార్ని విసిగించ బాకండమ్మా అట ! ఆహా ఏం 'టెంపరు !' అనుకున్నాడు పనిమనిషి తాయార్నుద్దేశించి.

'నా దగ్గర డబ్బు లేదు. కాళ్ల పట్టాలున్నాయి ఇస్తానుగాని పట్టుకెళ్లి ఎక్కడన్నా కుదువపెట్టి నీ అవసరం గడుపుకో! అ తర్వాత విడిపించి ఇద్దువుగాని' సాధ్యమైనంత తగ్గు స్వరంలో చెబుతోంది కౌసల్య.

'వద్దమ్మా వద్దు' అని ఇంకా ఏదో అంటోంది తాయారమ్మ.


భానుమూర్తివి పాము చెవులు! పట్టాలిచ్చేస్తుందట పట్టాలు!—మహా ధర్మదాత బయల్దేరింది !! . . . ఒళ్లుమండినట్టై 'కౌసల్యా' అని బిగ్గరగా అరిచాడు.

'ఏంటండీ !' అంటూ వచ్చింది కౌసల్య.

'ఏంటి ఏదో పట్టాలంటున్నావ్ ! కళ్లెర్రజేసి చూస్తూ అడిగాడు.

'అబ్బే నేనెప్పుడన్నాను !' కంగారు పడింది కౌసల్య.

'నేను విన్నాన్లేగాని బుకాయించబాకు. అలాంటి పిచ్చి పన్లేవఁన్నా చేస్తే మర్యాదగా వుండదు జాగ్రత్త!' అంటూ రంకె వేశాడు.




'అమ్మగారూ ! మళ్లీ తాయారమ్మ పిలుపు.

చిన్నబోయిన ముఖంతో మళ్ళీ అక్కడినుంచి వెళ్లిపోయింది కౌసల్య.

ఇలా అడ్డమైన వాళ్లమీదా జాలిపడి అడగ్గానే ఇచ్చేస్తుంటే కొంప గుల్లకావలసిందే! అనుకుంటూ, పేంటూ షర్టూ తొడుక్కుని — 'నే వెళ్తున్నా తలుపేసుకో' అంటూ లోపలికో కేక వేసి, విసురుగా వీధిన పడ్డాడు భానుమూర్తి.

నాలుగడుగులు వేశాడో లేదో నీలకంఠం ఎదురయ్యాడు.

'హలో' అంటూ విష్ చేసి, 'మీ ఇంటికే వస్తున్నాను — ఇంతలో నువ్వే ఎదురయ్యావు ' అన్నాడు నీలకంఠం ముఖం నిండా నవ్వు పులుముకుంటూ.

'అలాగా . . . ఏంటి సార్ సంగతి !' అడిగాడు భానుమూర్తి.

'అర్జంటుగా ఓ పాతిక్కావాలి!' నసుగుతూ చేతులు నలిపాడు నీలకంఠం

'నీ అర్జంటేంటో నాకు తెలుసులే' అని మనసులో అనుకున్నాడు భానుమూర్తి. 'ఐసీ! ఆపాటి దానికి మీ రావడం దేనికి సార్ ! — ఎవరితో నన్నా కబురు చేయలేకపోయారా !' అంటూ జేబులోంచి యాభై కాగితంతీసి అతని చేతిలో పెట్టాడు.

నీలకంఠం భానుమూర్తి వాళ్ల ఆఫీసులో హెడ్‌గుమస్తా. భానుమూర్తి సాధారణ గుమస్తా కావడంవల్ల ఇతనికంటే అతను సుపీరియరు ఐనా సరే-మందు జాస్తిగా కొట్టే అలవాటున్నందువల్ల — ఎవరిదగ్గర పడితే వాళ్లదగ్గర (ఈవెన్ అటెండర్ అయినా సరే) ఇలా తరుచుగా చేబదుళ్లు చేస్తుంటాడు. అయితే ఫస్టున జీతాలు తీసుకున్నప్పుడు మాత్రం ఠంచనుగా తీర్చేస్తుంటాడు! అందుచేత భానుమూర్తే కాదు ఎవరైనా సరే అతనికి అడగ్గానే చేబదులిస్తుంటారు. (వుంటే).

'ఫిఫ్టీనా!—ఛేంజ్ లేదోయ్!' అన్నాడు నీలకంఠం.

'నా దగ్గర ఖర్చుకి మరో పదుంది లెండి. మొత్తం వుండనీయండి. తర్వాత చూసుకోవచ్చు' అన్నాడు భానుమూర్తి మొహమాటానికి పోతూ.

'చాలా థాంక్సోయ్' అంటూ భుజం మీద చెయ్యేసి— 'ఎక్కడికోయ్ !' అన్నాడు నీలకంఠం.

'ఊరికే అలా సెంటర్ దాకా. మీరు కూడా వస్తారా !'

'నాకు వేరే పనుందోయ్'.

'అవునవును మీకు వేరే పనుంటుంది. అయినా త్రీఏస్‌ఫెన్ బార్‌కి రారిటు కాదుగా!' అని మనసులో అనుకుంటూ— 'సరే వెళ్లిరండి సార్' అని ముందుకు సాగిపోయాడు భానుమూర్తి.

* * *

ఎడూ ఏడున్నర మధ్యలో ఇంటికి తిరిగొచ్చిన భానుమూర్తి చేతికి ఓ ఎర్ర కాగితం అందించింది కౌసల్య.

'టెలిగ్రామా ! ఎక్కడనుంచి !' అని గాభరాపడుతూ అందులోకి దృష్టి సారించాడు భానుమూర్తి.

'ఎప్పుడొచ్చిందిది !

'ఇప్పుడే . . . సంతకం పెట్టించుకుని ఇచ్చి వెళ్లిపోయాడు. పక్కింటికి వెళ్లి సుబ్బారావుతో చదివించుకుందా మనుకుంటుంటే ఇంతలో మీరే వచ్చారు' చెప్పింది కౌసల్య 'ఇంతకీ ఏంటి సంగతి !' అడిగింది తనూ ఒకింత గాభరాపడుతూ. ఏదో వానం కాలం చదువు మాత్రమే చదువుకున్న కౌసల్యకు ఇంగ్లీషు బొత్తిగా రాదు!'

'మా నాన్న దగ్గర్నుంచి తమ్ముడికి జబ్బు ముదిరిపోయిందట! రాయవెల్లూరు తీసు కెళ్లమన్నారట! అర్జంటుగా ఐదొందలు టియమ్ వో చెయ్యమంటున్నారు' చెప్పాడు భానుమూర్తి.

'అలాగా . . . అయితే ఇప్పుడేలాగండీ!' అంది కౌసల్య ఆందోళనగా.

'ఎక్కడో ఓ చోట పుట్టించాలి' అంటూ చెప్పుల్లో కాళ్లు దూర్చాడు భానుమూర్తి.

'ఎక్కడికండీ!—భోంచేసి వెళ్దురుగాని అగండి!'

'ఊహుఁ . . . వెంటనే వెళ్లాలి. రామ్మూర్తి రేపేదో ఊరికెళ్తున్నాడట, ఇప్పుడెళ్తే క్లబ్బులోనైనా దొరుకుతాడు, అతనైతేనే సరగలడు పెద్దమొత్తంగదా!' అంటూ వెళ్లి పోయాడు భానుమూర్తి.

* * *

'ఐదొందలా! ప్రస్తుతం నా దగ్గర్లే వోయ్ . . . అయినా మా నాన్న నడిగి చూస్తాను' అన్నాడు రామ్మూర్తి.

రామ్మూర్తి భానుమూర్తి కొలీగు బాగా స్థితిమంతుడు. అందుచేత ఎప్పుడు చూసినా పూలరంగడిలా చీకూ చింతా లేకుండా హుషారుగా కనబడుతుంటాడు.

'పద . . . నేనుకూడా వస్తాను.'

'ఇప్పుడేనా! రేపు చూద్దాంలే.'

'చాలా అర్జంటు రామ్మూర్తి! మా తమ్ముడి పరిస్థితేం బావుండలేదు! రేపొద్దున్నే టియమ్ ఓ చెయ్యాలి' అర్థింపుగా చూశాడు భానుమూర్తి.

'అయితే కాసేపాగు . . . ఈ ఆటైపోగానే వెళ్దాం' అంటూ పేకాట జరుగుతున్న టేబిల్ కేసి వెళ్లిపోయాడు రామూర్తి. భానుమూర్తి వెళ్లే సరికి అతను డ్రాప్ చేసి కూర్చున్నందువల్ల ఏమిటి సంగతంటూ ప్రక్కకైతే రాగలిగాడు. కానీ ఆటాడి లేచి మధ్యలో లేచి రావడమంటే మాటలా!'

పేకాట గురించి భానుమూర్తికి బాగా తెలుసు. అతన్ని గనక బలవంతంచేస్తే చిరాకొచ్చి ఇచ్చేదికూడా ఇవ్వకుండా పోతాడేమోనన్న భయంతో—ఆట ముగిసేవరకూ ఓపిగ్గా కూర్చున్నాడు.

పదిన్నరవుతుండగా లేచాడు రామ్మూర్తి.

'పద వెళ్దాం'

మవునంగా అతన్ని వెన్నంటాడు భానుమూర్తి.

'నువ్వు కూర్చో . . . నేను వెళ్లి మా నాన్నగారితో మాట్లాడి వస్తాను' అంటూ భానుమూర్తిని హాల్లో కూర్చోబెట్టి లోపలికి వెళ్ళాడు రామూర్తి.

'అమ్మా! నాన్నగారేం చేస్తున్నారు!' అడుగుతున్నాడు రామ్మూర్తి.

'ఈవేళప్పుడేం చేస్తారు!' నిద్రపోతున్నారు! అయినా నాకు తెలీకడుగుతాను ఇంత పొద్దుపోయేదాకా ఏం పన్రా నీకు బజార్లో!' అంటోంది—రామ్మూర్తి తల్లి గావల్ను.

'ఫ్రెండ్స్‌తో సినిమా కెళ్లానేగాని, నాన్నగారినోసారి లేపమ్మా! పాపం మా కొలీగ్ ఒకతనికి అర్జంటుగా ఐదొందలు కావాలట! వాళ్ల తమ్ముడికి బాగోలేదట..' చెబుతున్నాడు రామూర్తి.

హాల్లోవున్న భానుమ్మూర్తికి వాళ్ల మాటలు స్పష్టంగానే వినబడుతున్నాయ్.

నిద్రలోంచి లేసారా వాళ్ల నాన్నగారు!

నూతనయవ్వనం పొందండి
సంతానవంతులు కండి. చర్మవ్యాధుల
నుండి విముక్తులు కండి.



హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి. సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు: ప్రతి ఆదివారం భీమవరం. షణ్ముఖలాడ్జి నందు ఉ॥ 11 గం॥ నుండి సా॥ 6-30 గం॥ వరకు ప్రతినెల 1. మరియు 16. తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సర లో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి 9 గం॥ వరకు

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్,
పార్కురోడ్, గుడివాడ-521 301
ఫోన్స్ 522 అండ్ 540

తెల్ల మచ్చలకు చికిత్స



తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను మాయం చేసేందుకు గాను మా మందు కనిపెట్టబడింది చికిత్సను గనుక పూర్తిగా పొందుతే మచ్చల రంగు మారి శరీరానికి మునుపటి రంగు తిరిగి వస్తుంది. జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది. మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి. మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారణకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది. రోగుల వయస్సుతో సహా జబ్బు పూర్తి వివారాలను వ్రాయండి.

దాంపత్య జీవితాన్ని ఆనందించండి





బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి అనందభరితమైన సుఖాన్ని అనుభవించ లేక పోతున్నారా...అయితే రహస్యమైన మీ జబ్బు యొక్క పూర్తి వివరాలను వ్రాయండి. దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి.

తెల్ల వెంట్రుకలు మరియు
వెంట్రుకలు రాలిపోవుట

జుట్టును డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి. జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడును చల్ల పరుస్తుంది. ఒక కోర్స్‌లో 3 ఫైల్స్ ధర రూ. 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

SHYAM AYURVED BHAVAN (A )
P.O. KATRI SARAI (GAYA) PIN : 805 105




లేచినా ఇస్తారో ఇవ్వరో!... గసురుకుంటారేమో!'

మొన్ననే వెళ్ళి చూసొచ్చాడు తాను. తమ్ముడి పరిస్థితి బొత్తిగా బావుండలేదు. ఇప్పుడు గనక సమయానికి డబ్బందించలేకపోతే...

ఆపైన వూహించలేకపోయాడు భానుమూర్తి.

'ఏంట్రా అర్ధరాత్రపుడు నీ గోల?' అన్న మాటలు భానుమూర్తి ఊహల్ని చెదిర్చివేసేయి! రామ్మూర్తి కంఠంకాదది. కానీ మగ గొంతుకే! అంటే వాళ్ల నాన్నగారు లేచారన్నమాట!

చెవులు రిక్కించాడు భానుమూర్తి.

'...పాపం చాలా ఆపదలోవున్నాడు నాన్నా! నిన్నడిగి ఇస్తానని చెప్పి ఇంటి కూడా తీసుకొచ్చాను!... విషయం చెప్తున్నాడు రామూర్తి.

'ఏడవలేకపోయావ్! ఎంత అవసరమైతే మాత్రం ఇలా అర్ధరాత్రపుడు ఇంటికి తీసుకురావడ వేంటి! లేవని చెప్పు.' —రామూర్తి తండ్రి కంఠం.

'అదికాదు నాన్నా! రేపొద్దున్నే టిఎమ్ వో చెయ్యాలట!... నిన్న జోగా రావుగారడిగితే రెండు వేల్చిన వాడివి నా ఫ్రెండుకి ఐదొందలివ్వలేవా!—'రామూర్తి కంఠం. అందులో ఓ పిసరు నిష్ఠురత.

'అయితే మాత్రం!.....జోగారావు గారికీ నీ గుమస్తా ఫ్రెండుకీ పోలికేంటి! అయినా ఇలా అడ్డమైన వాళ్లకీ అడిగ్గానే అప్పులిచ్చేయడానికి—మన దగ్గర డబ్బేవన్నా మురిగిపోతుందనుకున్నావా'— రామూర్తి తండ్రి కంఠం.

'ఉష్... నెమ్మది... అతనువింటే బాధ పడతాడు' రామూర్తి కంఠం.

ఆ తర్వాత వాళ్లు బాగా నెమ్మదిగా మాట్లాడుకున్నందువల్ల హాల్లోని భానుమూర్తికి వారేమీ వినిపించలేదు.

ఓ పదినిషాల తర్వాత హాల్లోకొచ్చి— 'సారీ బ్రదర్! మా నాన్నగారి దగ్గర కూడా లేవట! రియల్లీ అయామ్ వెరీవెరీ సారీ!' అన్నాడు రామూర్తి.

అప్పటికే పూర్తిగా నీరుగారిపోయి వున్నాడేమో, అలాగా అన్నట్టు తల పంకించాడే తప్ప మరేం అనలేదు భానుమూర్తి.

'సారీ భానుమూర్తి. రేపెక్కడన్నా చూపిస్తాలే, మరోలా అనుకోబాకు...' ఇంకా నొచ్చుకుంటూనే వున్నాడు రామూర్తి.

'ఫర్వాలేదులే' అంటూ లేచి నిలబడ్డ భానుమూర్తికి—ఆ ఇంటి గడప దాటుతుంటే హఠాత్తుగా ఆ సాయంత్రం తాయారమ్మ విషయంలో తనకీ భార్యకూ మధ్య జరిగిన ఘర్షణ గుర్తుకొచ్చింది! దీర్ఘంగా ఓ నిట్టూర్పువిడిచి ఇంటి దారి పట్టాడు.

* * *

మర్నాడు ప్రొద్దున్న—

భార్య మెడలోని నెక్లెస్ తీసుకువెళ్లి బ్యాంకులో కుదువపెట్టి తండ్రికి ఐదొందలు టిఎమ్ ఓ చేసొచ్చిన భానుమూర్తి—ఇంట్లో కాలు పెడుతూనే కౌసల్యని కేకేసి, 'తాయారమ్మ ఎన్ని డబ్బు లడిగిం, దన్నావుగా; ఇదిగో పాతిక; ఇవ్వు' అంటూ భార్యచేతికి నోట్లందించబోయాడు.

'తాయారమ్మ ఈ రోజు పనిలోకి రాలేదండీ! పాపం వాళ్ళబ్బాయికి ఎలా వుందో ఏమో!' అంది కౌసల్య—వాటినందుకోకుండా.

'గుడి ప్రక్కన తాటాకుల గుడిసెగదా వాళ్ళిల్లు! నే వెళ్ళి కనుక్కుంటానుండు' అంటూ భానుమూర్తి బైటికి దూసుకెళ్తుంటే ఆశ్చర్యంలో ఉక్కిరిబిక్కిరైంది కౌసల్య.

మేల్కొన్న మానవత్వం భానుమూర్తిని పరుగులు తీయించకపోయినా — పాపం పరుగులాంటి నడకతోనే వెళ్లాడు తాయారమ్మ ఇంటికి.

'పిల్లగాడు మూసినకన్ను తెరవట్లేదు బాబూ; ఒంటిమీద సోయలేదు. ఈణ్నిలా గొగ్గేసి పన్లోకెలా రాగలన్నె చెప్పండి...' —పనిలోకి రాలేదేమని అడగటానికి వొచ్చ్యంటాడనుకుంది గావల్ను, భానుమూర్తిని చూస్తూనే సంజాయిషీ ఇచ్చుకుంటున్న దానికి మల్లే చెప్పుకుపోసాగింది తాయారమ్మ.

'పన్లోకి రమ్మని కాదు తాయారమ్మా; పిల్లాణ్ణి హాస్పిటల్కి తీసుకెళ్లు; ఇదిగో యాభైరూపాయలు ఇంకా అవసరమైతే ఇంటికొచ్చి అడుగు. పిల్లాడికి తగ్గేదాకా పనిలోకి రానక్కర్లేదులే' అంటూ ఆమె చేతికి డబ్బందించాడు భానుమూర్తి.

అది కలో నిజమో అర్థంకాలేదు తాయారమ్మకి.

తాయారమ్మ ఆ అయోమయావస్థ నుంచి తేరుకునేలోగనే 'వస్తాను తాయారమ్మా!' అంటూ అక్కడినుంచి వెళ్లిపోయాడు భానుమూర్తి.

*